# ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్ నియామకాలు

## పేర్ల నమోదుకు 21 వరకు గడువు

విజయనగరం కోట, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అప్రెంటిస్‌షిప్ నియామకాల కోసం ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం అప్పలరాజు ఒక ప్రకటనలతో తెలిపారు. విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, శ్రీకాకుళం జిల్లాల వారీగా వారి ప్రాంతంలో నమోదు చేసుకోవాలని సూచించారు. www.apprenticeship.gov.in వెబ్‌సైట్‌లో మార్చి 7 నుంచి 21లోగా నమోదు చేసుకోవాలని, తర్వాత ఎస్టాబ్లిష్‌మెంట్ సెర్చ్‌లోకి వెళ్లి సొంత జిల్లాలను ఎంపిక చేసుకొని సంబంధిత ట్రేడ్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏ జిల్లాకు చెందిన వారు అక్కడికే అర్హులని పేర్కొన్నారు. సొంత జిల్లాలో సంబంధిత ట్రేడ్ ఖాళీ లేకపోతే వేరే జిల్లాలో పని చేసేందుకు అంగీకార పత్రాన్ని ధ్రువపత్రాల పరిశీలన సమయంలో ఇవ్వాలని వివరించారు.

### 23 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

అభ్యర్థుల ధ్రువపత్రాలను ఈ నెల 23 నుంచి 30 వరకు పరిశీలించనున్నారు. తూర్పుగోదావరి జిల్లా అభ్యర్థులకు 23, 24 తేదీల్లో, విశాఖపట్టణం వారికి 26, 27, శ్రీకాకుళం అభ్యర్థులకు 28న, విజయనగరం అభ్యర్థులకు 30న పరిశీలన ఉంటుందని వివరించారు. ఆయా తేదీలలో విజయనగరం వీటీ అగ్రహారంలోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలకు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని సూచించారు.

**జిల్లాల వారీగా ట్రేడ్‌లు, ఖాళీల వివరాలిలా..**

| ట్రేడ్ | తూర్పుగోదావరి | విశాఖపట్టణం | శ్రీకాకుళం | విజయనగరం |
|---|---|---|---|---|
| డీజిల్ మెకానిక్ | 195 | 225 | 90 | 89 |
| మోటార్ మెకానిక్ | 11 | 13 | 5 | 4 |
| ఎలక్ట్రీషియన్ | 37 | 43 | 17 | 20 |
| వెల్డర్ | 11 | 13 | 5 | 5 |
| పెయింటర్ | 26 | 30 | 30 | 12 |
| షీట్ మెటల్ | 5 | 62 | 24 | 38 |
| మెషినిస్ట్ | 0 | 0 | 0 | 4 |
| డ్రాఫ్ట్‌మెన్ సివిల్ | 1 | 1 | 0 | 0 |
| మిల్‌రైట్ మెకానిక్ (మెకానిక్, మెకానికల్, మెయింటనెన్స్) | 4 | 5 | 2 | 3 |
| మొత్తం | 290 | 392 | 155 | 175 |

ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న పత్రం, పదో తరగతి, ఐటీఐ మార్కుల జాబితాలు, ఆధార్‌కార్డు, బయోడేటా, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులైతే కులధ్రువీకరణ పత్రాలు, ఎన్‌సీసీ, క్రీడా అర్హతలున్న వారు అసలు, ఒక సెట్టు జెరాక్సు ప్రతులు తీసుకురావాలని సూచించారు.